




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబరు 6, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కింగ్ అవ్వుడు సంగతి పక్కనపెట్టు..

# ముందు డిపాజిట్ తెచ్చుకో కిషన్ రెడ్డి!

- డ్రగ్స్, కంటోన్మెంట్‌పై సవాళ్లు విసిరి పారిపోయారు
- దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో బీజేపీ డిపాజిట్ తెచ్చుకోవాలి
- అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఇబ్బందేంటి?
- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: అభివృద్ధిపై చర్చకు సవాల్ విసరటం.. ఆ తర్వాత పారిపోవటం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అలవాటేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలపై ప్రేమ చూపిస్తూ.. ఇతర పార్టీల పాలిత రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని షేక్‌పేట, యూసుఫ్‌గూడలో రోడ్‌షో నిర్వహించి కార్నర్ మీటింగ్‌లలో సీఎం ప్రసంగించారు. 'చర్చలకు సవాల్ విసరడం.. పారిపోవడం కేటీఆర్‌కు అలవాటే. గతంలో గంజాయి, డ్రగ్స్ టెస్టులంటే అమర వీరుల స్థూపం వద్ద నేను ఆరు గంటలు వేచి చూశాను. ఆయన రాలేదు. ఆసెంబ్లీలో చర్చిద్దామంటే తండ్రి కొడుకులు పారిపోయారు. మొన్నటికి మొన్న కంటోన్మెంట్‌లో శ్రీ గణేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నేను రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేశానని చెబితే.. అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పు రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. శ్రీ గణేష్ రూ.5 వేల కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలు చూపిస్తే.. రాజీనామా చేయకుండా పారిపోయిన కేటీఆర్, మళ్లీ చర్చలకు సవాల్ విసురుతున్నారు'అని ఎద్దేవా చేశారు. బీజేపీ పాలిత గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ



## చెత్త ఎవరిది - సత్తా ఎవరిది?

### రేవంత్‌కు కేటీఆర్ ఓపెన్ చాలెంజ్

"పదేండ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ హయాం ఎవరి పనితీరు మెరుగో ప్రజలే నిర్ణయించాలి"

"సమయం, స్థలం మీరు చెప్పండి కమాండ్ కంట్రోల్, గాంధీభవన్, అసెంబ్లీ ఎక్కడైనా రెడీ"

జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక విడుదలలో కేటీఆర్ సవాల్

"మా కాలంలో 42 ఫ్లైఓవర్లు, మీ పాలనలో ఒక్క రోడ్డు పూడ్చారా?"

"లక్ష ఇళ్లు కట్టాం, మీరు ఒకదైనా నిర్మించారా?"

"రేవంత్, మోదీ బంధం ఫెవికాల్‌లా గట్టిది"

"ఫార్ములా-ఈ కేసులో లైడిటెక్టర్ టెస్టుకూ సిద్ధం"

హైదరాబాద్, నవంబర్ 5: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించారు. "గత దశాబ్దంలో మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన పనులు ఓపెన్‌గా పోల్చుకుందాం. చెత్త ఎవరిది, సత్తా ఎవరిది ప్రజలు చూద్దాం," అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సవాల్ విసిరారు.

**స్థలం మీది, సమయం మీది - మేము సిద్ధం**

జూబ్లీహిల్స్ ప్రగతి నివేదికను తెలంగాణ భవన్‌లో విడుదల చేసిన కేటీఆర్ మాట్లాడుతూ, చర్చ కోసం ప్రదేశం, సమయం నిర్ణయించడాన్ని రేవంత్‌కే వదిలారు. "కమాండ్ కంట్రోల్ సెంటర్ కావొచ్చు, గాంధీభవన్ కావొచ్చు, అసెంబ్లీ అయినా సరే ం ఎక్కడైనా సిద్ధం" అన్నారు. హైదరాబాద్‌లో తమ పాలనలో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటికే రిబ్బన్ కట్ చేస్తోందని విమర్శించారు. "ఈ రెండేళ్లలో కొత్తగా ఒక్క రోడ్డు వేసారా?

(మిగతా 2వ పేజీలో)

## జగద్గిరిగుట్టలో నడిరోడ్డుపై ఉలికిపాటు



బస్టాండ్ వద్ద కత్తిపోట్లు.. రక్తమోడిన రోడ్డుపై గందరగోళం

ఆర్థిక వివాదమే ఘర్షణకు దారితీసినట్లు అనుమానం

రోషన్‌పై దాడి చేసిన రౌడీషీటర్ బాల్ రెడ్డి, సహచరుడు పరారీ

ఆసుపత్రిలో తీవ్రంగా గాయపడిన యువకుడు




## నేడే బిహార్ తొలి దశ పోలింగ్

సర్వం సిద్ధంచేసిన ఈసీ

1,314 అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న 3.75 కోట్ల మంది ఓటర్లు

# ఈసీపై రాహుల్ హైడ్రోజన్ బాంబు

- హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లున్నాయి
- వీటి సాయంతోనే బీజేపీ గెలిచింది
- బ్రెజిలియన్ మోడల్‌కూ ఓట్లు
- 22 సార్లు ఆమె పేరిట ఓటేశారు
- ఈ మోసాన్ని బిహార్‌లోనూ అమలుచేయబోతున్నారు
- ఈసీ, బీజేపీపై నిప్పులు కురిపించిన కాంగ్రెస్ అగ్రనేత

2లో

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నిల సంఘంపై, కేంద్ర ప్రభుత్వంపై సాధారణ విమర్శలు చేసే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం భారీ హైడ్రోజన్ బాంబు పడేశారు. ఏకంగా పాతిక లక్షల నకిలీ ఓట్లతో, ఈసీ అండదండలతో హరియాణా ఎన్నికల్లో బీజేపీ దొంగమార్గంలో గెలిచిందని రాహుల్ విమర్శించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను చోరీచేశారని ఆరోపించారు. హరియణాలో బీజేపీ విజయం సాధించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్





ప్రపంచ కప్ టైటిల్ సాధించిన

## భారత మహిళా జట్టుతో మోదీ భేటీ

"మూడుసార్లు ఓడినా తలవంచలేదు.. మీ పునరాగమనం ప్రేరణదాయకం" అని ప్రశంస

'నమో' పేరుతో ప్రత్యేక జెర్సీని సంతకాలతో అందజేసిన ఆటగాళ్లు

దేశానికి 'ఫిట్ ఇండియా' సందేశం చాటాలని ప్రధాని పిలుపు

మోదీతో సమావేశంలో 2017 ఫైనల్ జ్ఞాపకాలు పంచుకున్న స్మృతి, హర్మన్



## చెరువుల మధ్యలో పట్టాలు జారీ చేస్తున్నారా?: హైకోర్టు

భూముల పరిశీలన లేకుండా రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేస్తున్నారని న్యాయస్థానం విమర్శ

# చెత్త ఎవరిది - సత్తా ఎవరిది?

కనీసం గుంతలు అయినా పూడ్చారా?" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించిందని గుర్తుచేశారు. "కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు అయినా కట్టిందా? కాకపోతే చర్చకు రండి" అని కేటీఆర్ సవాల్ విసిరారు.

**"కరెంట్ ఇచ్చాం, మీరు బల్బ్ బిగించారా?"**

విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్‌ను కేటీఆర్ ధ్వజమెత్తారు. "మేము 24 గంటల కరెంట్ ఇచ్చాం. ఈ రెండు సంవత్సరాల్లో ఒక ఎల్ఈడీ బల్బ్ అయినా మీరు బిగించారా?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో 16 వేల నర్సరీలు ఏర్పాటు చేశామని, పచ్చదనాన్ని విస్తరించామని చెప్పారు. "ఇప్పుడు ఒక్క నర్సరీ కూడా లేదు, చెట్లు నరుకుతున్నారు. ఇది మీ పర్యావరణ బాధ్యతా?" అని నిలదీశారు.

**"నేరాల పెరుగుదల - ప్రభుత్వ వైఫల్యం"**

ప్రస్తుత పాలనలో హత్యలు, దోపిడీలు, డ్రగ్స్ కేసులు పెరిగాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "సీసీ కెమెరాల తో మేము నగర భద్రతను పెంచాం. ఇప్పుడు క్రైమ్‌రేట్ ఆకాశాన్నంటింది. హోం శాఖ మీ చేతిలో ఉంది కదా ఎ సమాధానం ఏమిటి?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, రేవంత్‌రెడ్డి మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందని ఆరోపిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్%–%బీజేపీ కలసి పాలన నడిపిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనపై ఉన్న ఆరోపణల విషయంలో దమ్ముంటే ప్రభుత్వం అరెస్టు చేయాలని సవాల్ విసిరారు. "నేను లైడిటెక్టర్ టెస్ట్‌కు



సిద్ధం. రేవంత్‌రెడ్డి కూడా సిద్ధమా?" అని ప్రశ్నించారు. ప్రజలకు పిలుపునిస్తూ ఎ "ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి" అని కోరారు.

# చెరువుల మధ్యలో పట్టాలు జారీ చేస్తున్నారా?: హైకోర్టు

## భూముల పరిశీలన లేకుండా రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేస్తున్నారని న్యాయస్థానం విమర్శ

హైదరాబాద్: చెరువుల రక్షణలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం మరోసారి హైకోర్టు దృష్టికి వచ్చింది. వాస్తవ స్థితి తెలుసుకోకుండా పట్టాలు జారీ చేస్తున్న రెవెన్యూ అధికారుల తీరు పట్ల హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూములకు కూడా పట్టాలు ఇవ్వడం ద్వారా అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "ఒక చెరువులో 37 ఎకరాలు ఉంటే, అందులో 27 ఎకరాలను ఎవరికైనా పట్టా ఇచ్చే ధైర్యం ఎలా వచ్చింది?" అని ప్రశ్నించింది. "ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తే, ఈ దేశం మెరుగుపడాలంటే రెవెన్యూ శాఖనే రద్దు చేయాలి" అని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని అడవిమల్లెల గ్రామ రైతులు బోనం సంజీవరెడ్డి సహా ఎనిమిది మంది తమ భూములను మిషన్ కాకతీయలో చేర్చడాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ భూములు తమ పట్టాల కింద ఉన్నాయని, వాటిని చెరువుగా చూపించి నీటిపారుదల శాఖ ఏకపక్షంగా జోక్యం చేసుకుందని వారు వాదించారు.

**న్యాయస్థానం ప్రశ్నలు**

వారికి నోటీసులు ఇవ్వకుండానే అధికారాలు నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించగా, న్యాయమూర్తి కూడా అదే విషయంపై ప్రభుత్వ ప్రతినిధులను ప్రశ్నించారు. "చెరువు నీటిమట్టం పెరిగితే పక్కనున్న భూములు మునిగిపోతాయా లేదా అనే అంశం మీకు తెలుసా? ప్రైవేట్ భూములపై ఎలా నిర్ణయాలు తీసుకుంటున్నారు?" అని ప్రశ్నించారు.

**ఏజీపీ సమాధానం**

ప్రభుత్వ న్యాయవాది కొత్త ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు మాత్రమే భూములు



సేకరిస్తామన్నారు. కానీ, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా పరిహారం ఇచ్చే అవకాశం లేదన్నారు. దీనిపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

**తీవ్ర వ్యాఖ్యలు**

"ఎఫ్‌టీఎల్ భూములను అధికారులే చెరువుల పరిధిగా చెబుతున్నారు. అదే భూములకు పాస్‌బుక్కులు ఇవ్వడం అంటే ఇది ఏ న్యాయం?" అని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఖమ్మం కేసులో 29 సర్వే నంబర్ పూర్తిగా చెరువులో ఉంది, అయినా దాన్ని మెట్టభూమిగా చూపారు. అధికారుల తప్పిదం వల్ల ప్రజలే మూల్యం చెల్లిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఖమ్మం కలెక్టర్ ఒక వారంలో కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. "ఈ ఆదేశాలను పాటించకుంటే, తదుపరి విచారణలో చర్యలు తప్పవు" అని స్పష్టం చేసింది.

# ప్రపంచ కప్ టైటిల్ సాధించిన భారత మహిళా జట్టుతో మోదీ భేటీ

**"మూడుసార్లు ఓడినా తలవంచలేదు..**
**మీ పునరాగమనం ప్రేరణదాయకం" అని ప్రశంస**

**'నమో' పేరుతో ప్రత్యేక జెర్సీని సంతకాలతో అందజేసిన ఆటగాళ్లు**

**దేశానికి 'ఫిట్ ఇండియా' సందేశం చాటాలని ప్రధాని పిలుపు**

**48 ఏళ్ల నిరీక్షణ ముగించి చరిత్ర సృష్టించిన హర్మన్ సేన**

**మోదీతో సమావేశంలో 2017 ఫైనల్ జ్ఞాపకాలు పంచుకున్న స్మృతి, హర్మన్**



న్యూఢిల్లీ, నవంబర్ 5: ప్రపంచకప్ విజేతలుగా చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. నవి ముంబై వేదికగా జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో గెలిచి ఐసీసీ మహిళల వన్డే ట్రోఫీని సాధించిన తర్వాత, జట్టు బుధవారం ఢిల్లీలోని 7 లోక్‌కళ్యాణ్ మార్గ్‌లో మోదీని కలిసింది.

**ప్రధాని నివాసంలో సత్కారం**

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, కోచ్, మరియు జట్టు సభ్యులు ట్రోఫీతో కలిసి ఫోటోలకు నిలిచారు. అనంతరం ప్రధానితో సుమారు గంటసేపు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జట్టు తరఫున ఆటగాళ్లు తమ సంతకాలతో కూడిన NaMo ప్రత్యేక జెర్సీని కానుకగా ఇచ్చారు. మూడుసార్లు వరుసగా ఓటమి ఎదురైనా, ఆ తర్వాత గెలుపు దిశగా పుంజుకున్న ధైర్యాన్ని ప్రధాని ప్రశంసించారు. "అదే అసలైన క్రీడాస్ఫూర్తి. ఒత్తిడిని జయించి భారత జట్టుగా నిలబడ్డారు. మీరు దేశానికి గర్వకారణం," అని అన్నారు. ఆటగాళ్లతో మాట్లాడుతూ, "ప్రతి పాఠశాల, ప్రతి యువకుడు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి. మీరు ఆ మార్గంలో రోల్ మోడల్‌గా ఉండాలి," అని మోదీ సూచించారు. ఆరోగ్యకర జీవనశైలిపై ప్రచారం చేయమని, పిల్లలకు శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరించమని ఆయన కోరారు.

**జట్టు జ్ఞాపకాలు పంచుకుంది**

భేటీ సందర్భంగా హర్మన్‌ప్రీత్ 2017లో ఇంగ్లండ్ చేతిలో జరిగిన ఫైనల్ ఓటమిని గుర్తుచేసుకున్నారు. స్మృతి మంధాన మాట్లాడుతూ, "ఆ సమయంలో మీరు మాకు చెప్పిన ప్రోత్సాహ వాక్యాలు ఈ విజయంలో మాకు బలం ఇచ్చాయి," అని తెలిపారు. భారత మహిళా జట్టు ఐసీసీ వన్డే ట్రోఫీని గెలవడం 1977 తర్వాత మొదటిసారి. ఈ విజయంతో మహిళా క్రికెట్‌కు కొత్త దిశ లభించిందని మోదీ పేర్కొన్నారు. "మీ గెలుపు కేవలం క్రీడా విజయం కాదు ఎ భారత మహిళా శక్తి ప్రతీక," అని ఆయన అభినందించారు.

# నేడే బిహార్ తొలి దశ పోలింగ్

## సర్వం సిద్ధంచేసిన ఈసీ.. 1,314 అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న 3.75 కోట్ల మంది ఓటర్లు

పట్నా: బిహార్ శాసనసభ ఎన్నికల్లో భాగంగా తొలి దశలో 121 నియోజకవర్గాల్లో హోరాహోరీగా ప్రచారం జరగ్గా నేడు పోలింగ్ అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య మొదలుకానుంది. అధికార ఎన్‌డీఏ, విపక్షాల మహాగర్‌బంధన్ కూటమి అభ్యర్థులు సహా మొత్తం 1,314 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చేందుకు తొలి దశలో 3.75 కోట్ల మంది ఓటర్లు సిద్ధమయ్యారు. గురువారం మొత్తంగా 45,241 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. వీటిల్లో 36,733 కేంద్రాలు గ్రామీణప్రాంతాల్లో ఉండటం గమనార్హం. గురువారం ఓటేస్తున్న వారిలో 10.72 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారు. విపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్, బీజేపీ నేత, ప్రస్తుత డెప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పోటీచేస్తున్న నియో జకవ ర్గాల్లోనూ గురువారం తొలిదశలోనే పోలింగ్ జరగనుంది.




రాఘోపూర్‌లో హ్యాట్రిక్ కోసం తేజస్వీ కన్నేయగా, 2010లో రబ్రీ దేవిని ఓడించిన బీజేపీ నేత సతీశ్ కుమార్ ఈసారి తేజస్వీని ఓడించాలని తహతహలా డుతున్నా రు.

రాఘోపూర్‌లో ఎలాగైనా తేజస్వీని ఓడించాలని జనసురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, గతంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కంకణం కట్టుకున్నారు. పొరుగు నియోజకవర్గంలో తేజస్వీ సోదరుడు తేజ్ ప్రతాప్ సైతం సొంతంగా జశక్తి జనతాదళ్ పార్టీ పెట్టి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. నితీశ్ కుమార్ ప్రభుత్వంలో మంత్రి అయిన విజయ్ కుమార్ సిన్హా సైతం లఖీసరాయ్‌లో నాలుగోసారి గెలుపుపై గంపెడాశలు పెట్టుకు న్నారు. జనసురాజ్ పార్టీ కార్యకర్త హత్య కేసులో అరెస్టయిన జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ పోటీచేస్తున్న మొఖానాలోనూ గురువారమే పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఆర్జేడీ తరఫున వీణాదేవి పోటీచేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరక్కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు, పోలీసులు తెలిపారు.

## సవాళ్లు విసరడమే.. వాటినుంచి తప్పించుకోవడమే

# కేటీఆర్ స్వభావం: సీఎం రేవంత్

మోదీ, అమిత్‌షాలతో మాట్లాడి కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించే ప్రయత్నం చేయాలి" అని సీఎం సవాలు విసిరారు.

**జూబ్లీహిల్స్‌లో సవాల్**

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను కనీసం 30 వేల ఓట్ల తేడాతో గెలిపిస్తామని హామీ ఇచ్చిన రేవంత్, "కిషన్‌రెడ్డికి ధైర్యం ఉంటే డిపాజిట్ కాపాడుకుంటాడో చూద్దాం" అన్నారు. బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని, కేసీఆర్–మోదీ ఒకటే అని ఎద్దేవా చేశారు.

**ముస్లింలకు కాంగ్రెస్ విశ్వాసపాత్రం**

"కాంగ్రెస్ అంటే ముస్లింలకు నమ్మకం, ముస్లింలంటే కాంగ్రెస్‌కే గౌరవం" అని రేవంత్ పేర్కొన్నారు. కొడంగల్‌లో వరుసగా మూడు విజయాల్లో మైనార్టీల మద్దతు కీల కమని తెలిపారు. "అజహరుద్దీన్‌కు మంత్రి హోదా ఇవ్వడంలో కిషన్‌రెడ్డికి ఏ ఇబ్బం ది?" అని ప్రశ్నించారు. ప్రచారంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజహరుద్దీన్, కొండా సురేఖ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాదీ

అమెరికాలోని జార్జియాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసి, ఓ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. గజాలా జార్జియా సదరన్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ ఆనర్స్ పూర్తి చేసి, అట్లాంటాలోని ఎమరీ విశ్వవిద్యాలయం నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. గజాలా వివాహం హైదరాబాద్‌కు చెందిన అమెరికాలోనే నివసించే అజహర్ రఫీక్‌తో జరిగింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు. అజహర్ ప్రస్తుతం నాసాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి వెళ్లారు. రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో 30 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసి.. వేలాది మంది విద్యార్థులకు గజాలా మార్గదర్శకత్వం వహించారు. విద్యారంగంలో చేసిన సేవలు ఆమె రాజకీయ ప్రవేశానికి పటిష్టమైన పునాదిగా నిలిచాయి. ప్రొఫెసర్‌గా సుదీర్ఘ అనుభవం తర్వాత.. గజాలా 2019లో తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు.

**గజాలాకు సీఎం అభినందనలు**

వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన డెమొక్రటిక్ పార్టీ నేత గజాలా హష్మీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జన్మించిన గజాలా ఆ తర్వాత కాలంలో అమెరికాలో స్థిరపడి ఈ ఘనత సాధించారని కొనియాడారు.

# ప్రతి ఎనిమిది మందిలో ఒకరు నకిలీ ఓటరు : రాహుల్

ఓ సెట్ డాక్యుమెంట్లను విడుదల చేస్తూ, 25 లక్షలకుపైగా ఓట్లు దొంగిలించబడ్డాయని పేర్కొన్నారు. "ఈ ఫైల్స్‌లో హర్యానా ఓటర్ల జాబితాలోని ప్రతి తారుమారుకు రుజువులు ఉన్నాయి. మేము సేకరించిన డేటా ప్రకారం 5.21 లక్షల నకిలీ ఓటర్లు, 93,000 చెల్లని నమోదు పేర్లు, 19 లక్షల బల్క్ ఓట్లు ఉన్నాయి," అని రాహుల్ తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "హర్యానాలో కాంగ్రెస్ స్పష్టమైన విజయం సాధించింది. కానీ దాన్ని ప్లాన్ చేసిన మోసంతో ఓటమిగా మార్చారు. ఇది ఒక రాష్ట్రం వరకే కాదు ఎ జాతీయ స్థాయిలో కూడా ఇలాంటి జోక్యం జరుగుతోందనే అనుమానం మాకు ఉంది," అని అన్నారు. తాను చూపిన స్లయిడ్లలో అసలు ఓటర్లతో పోల్చిన నకిలీ పేర్లు, డూప్లికేట్ ఐడీలు వివరించారు. "ప్రతి ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు నకిలీగా ఉన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతం," అని ఆయన అన్నారు. ఓటు చోరీ కోసం అంతర్జాతీయ సాంకేతికతను వాడారని రాహుల్ ఆరోపించారు. "బ్రెజిల్‌లో ఉపయోగించిన మోస పద్ధతులను ఇక్కడ కాపీ చేశారు. సాఫ్ట్‌వేర్, డేటాబేస్‌లను వక్రీకరించి ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారు," అని వెల్లడించారు. "ప్రతీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ ఆధిక్యాన్ని చూపించింది. కానీ చివరి ఫలితాలు పూర్తిగా వ్యతిరేకంగా వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లలో కూడా వ్యత్యాసాలు బయటపడ్డాయి ఎ హర్యానా చరిత్రలో ఇది మొదటిసారి," అని ఆయన పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం స్పందన**

రాహుల్ ఆరోపణలను ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. రాష్ట్ర ఓటర్ల జాబితాపై ఎటువంటి అధికారిక అప్పీలు రాలేదని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని వారు ప్రకటించారు.

# వెలుగే కాంగ్రెస్ గుర్తు : భట్టి విక్రమార్క

ఏ హామీ కూడా నెరవేర్చలేదు. కేసీఆర్ పాలనలో ఇల్లు దక్కిన కుటుంబం ఒక్కటీ లేదు," అని భట్టి విమర్శించారు. "కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను దేశంలోనే అగ్ర స్థానంలో నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేస్తోంది," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లాల్‌కృష్ణ మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రెండు గంటల్లోనే శ్రీవారి దర్శనం!

శ్రీవారి ఆలయాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో 'శ్రీనివాస సేతు'గా మారిన తిరుపతి ఫ్లైఓవర్‌కి మళ్లీ 'గరుడ వారధి' పేరును పునరుద్ధరించినట్లు టీటీడీ చైర్మన్ తెలిపారు. తిరుపతి విమానాశ్రయాన్ని లిలి'శ్రీ వేంకటేశ్వర ఎయిర్‌పోర్టు'లిలిగా నామకరణం చేస్తూ ఫైల్‌ను రాష్ట్ర క్యాబినెట్‌కి పంపినట్లు చెప్పారు. తిరుమల కొండ అడుగున 50 ఎకరాల్లో 25 వేల మంది భక్తులకు వసతి కల్పించే ప్రణాళిక ఉందని బీఆర్ నాయుడు తెలిపారు. ఒంటిమిట్ట ఆలయం వద్ద 108 అడుగుల జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విశాఖ శారదా పీఠానికి కేటాయించిన భూముల లీజులను రద్దు చేసినట్లు వెల్లడించారు. తన ఏడాది పాలనలో టీటీడీకి రూ.1,000 కోట్ల విరాళాలు అందాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టీటీడీ ఆలయాల్లో నిత్య అన్నదానం కార్యక్రమం అమలు చేయనున్నట్లు వివరించారు.

## హైదరాబాద్: జగద్గిరిగుట్టలో నడిరోడ్డుపై ఉలికిపాటు

**బస్టాండ్ వద్ద కత్తిపోట్లు.. రక్తమోడిన రోడ్డుపై గందరగోళం**

హైదరాబాద్, నవంబర్ 5: జగద్గిరిగుట్ట ప్రాంతంలో బుధవారం సాయంత్రం ఘోర సంఘటన చోటుచేసుకుంది. స్థానిక బస్టాండ్ వద్ద యువకుడు రోషన్‌పై కత్తిపోట్లు జరగడంతో అక్కడ ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు, రౌడీషీటర్ బాల్ రెడ్డి, అతని సహచరుడు రోషన్‌పై ఆకస్మికంగా దాడి చేసినట్లు తెలిసింది. మొదటి సమాచారం ప్రకారం, దాడి వెనుక డబ్బు లావాదేవీ వివాదం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రోషన్ తీవ్రమైన గాయాలతో కుప్పకూలగా, స్థానికులు వెంటనే అతన్ని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు రోషన్ పరిస్థితి గంభీరంగా ఉందని తెలిపారు. శరీరంపై బలమైన కత్తిపోట్లు ఉన్నాయని, అత్యవసర చికిత్స కొనసాగుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. సంఘటన సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. ప్రాథమిక వివరాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడి అనంతరం పరారైన బాల్ రెడ్డి, అతని సహచరుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు ప్రారంభించాయి. సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, దాడి కారణాలు, ప్రణాళికపై పోలీసులు క్లూస్ వెతుకుతున్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది..

### గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో ఖచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధ వారం షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామం లోని వెటర్నరీ కాలనీ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ తో కలిసి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. ఖచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు. అడుగడుగునా జనాల అనూహ్యంగా స్పందన, మంగళ హారతులతో మాఅభ్యర్థి మాగంటి సునీత కి స్వాగతం పలుకుతున్నారు అని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండా నే అని సాయిబాబా తెలియజేశారు.




## ఆనందిత ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ పీజీ వారి సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు నిత్య బిక్ష ,అల్పాహారం

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ అయ్యప్ప సొసైటీ దుర్గా మాత ఆలయం వద్ద ఆనందిత ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ పీజీ వారి సౌజన్యంతో అయ్య ప్ప స్వామి పై అచంచల భక్తితో రోజు కు కనీసం ఒక 50 మంది అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం బిక్ష, సాయంత్రం అల్పాహారం అందిస్తూ తన భక్తిని చాటుకున్న మనోహర్ స్వామి కార్తీక మాసం లో అయ్యప్ప స్వామి మాలలు ధరించి స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే స్వాములకీ అన్నదాన ప్రభువునవడం నా అదృష్టం గా భావిస్తున్నాం అని అక్టోబర్ నెల 24 తారీఖున ఆరంభమై ఈ నెల 23 ఈ బిక్ష, ఆల్పా హార కార్యక్రమం ను నిర్వహిస్తామని ఈ సందర్భంగా మాల ధరించిన మనోహర్ స్వామి ఈ సందర్భంగా తెలిపారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా పందుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు





సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 05( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ సంఘ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మొగుదాల సత్తయ్య గౌడ్ , పాలకుర్ల యాదయ్య గౌడ్ , బద్దం యాదయ్య గౌడ్, అధ్యక్షుడిగా పందుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా పెద్దగోని విష్ణు, కోశాధికారిగా వీరమల్ల జంగయ్య, సహాయ కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కొండ నవీన్, కార్యవర్గ సభ్యులుగా పాలకుర్ల శ్రీను,మారగొని స్వామి, ఐటిపాముల అంజయ్య, నీళ్ల శ్రీశైలం, బద్దం యాదయ్య, దూసరి నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి గౌడ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు గౌడ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు వీరమల్ల యాదయ్య నీళ్ళ గాలయ్య, బద్దం బాలరాజు, మాధగొని బాలరాజు, పల్లె రాములు , కొండ రవి పాలకూర్ల స్వామి రాపర్తి కరుణాకర్ కొండ సత్తయ్య గునిగంటి బాలరాజ్ బండారు యాదయ్య గునిగంటి రాజు సురిగి శ్రీశైలం, పల్లె ఆనంద్ పెద్దగోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,డైరెక్టర్ అశోక్

సంస్థాన్ నారాయణపురం,నవంబర్05,( వార్త మిర్రర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో ముఖ్యఅతిదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,డైరెక్టర్ అశోక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిల్లపురం జాతరకు తరలివస్తున్న భక్తుల కొరకై హెల్త్ క్యాంప్,మంచి నీటి సదుపాయాలు కలుగజేశారు. మును ముందు ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందజేస్తారని,భక్తుల కి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు,అభిమానులు,భక్తులు, తదితరులు,పాల్గొన్నారు.

# సగరుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి

### తుడుకుర్తి సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి.. హాజరైన ఎమ్మెల్సీ దామోదరరెడ్డి, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర





నాగర్ కర్నూల్ వార్త మిర్రర్ ప్రతినిధి : సగరుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ నియోజకవర్గ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని తూడుకుర్తి సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర లతో కలిసి గురువారం సగర కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణరంగ కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్న సగరుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. సగర కులానికి కావాల్సిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సగరులు రాజకీయంగా ఎదిగేందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా నేడు సగరుల జీవితాలు కొనసాగుతున్నాయని, సగరుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే బీసీడీ నుంచి ఏలోకి మార్చడం ఏకైక పరిష్కారమని అన్నారు. ఏ నాయకుడైతే సగరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారో వారిని భవిష్యత్తులో సగర జాతీయ ఆదరిస్తుందని స్పష్టం చేశారు. తూడుకుర్తి సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు సగర, రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ మోడల ఆంజనేయులు సగర, జిల్లా గౌరవాధ్యక్షులు అల్లం రాముడు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల వెంకటయ్య సగర, యాదాద్రి సగర అన్నదాన సత్రం అధ్యక్షుడు కెపి రాములు సగర, గౌరవాధ్యక్షులు బంగారు నర్సింహ సగర, ప్రధాన కార్యదర్శి మదంశెట్టి కృష్ణ సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, జిల్లా సగర సంఘం అధికార ప్రతినిధి సూరంపల్లి సుధాకర్ సగర, నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రనారాయణ సగర, మాజీ ఎంపీపీ బండి శాంతనరసింహ, మాజీ ఎంపీపీ కోటయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నిర్మల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, సగర సంఘం నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా పనిచేయాలి..

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ సర్కిల్ లో ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు సమక్షంలో జరిగిన భారీ రోడ్డు షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని అన్నారు. కాలనీలలో, బస్తీలలో అందరి నోట హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలుపించుకుంటామని తెలిపినట్లు అన్నారు. విద్యావంతుడు యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్త ఉన్న నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపుంచుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ



జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, సిటీ యూత్ అధ్యక్షులు విజయ్ యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతీనగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బోరబొండ డివిజన్ మోతీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బొడ్డు రవిశంకర్, గంగవరపు రామకృష్ణ ప్రసాద్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్‌జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా, బోరబొండ డివిజన్ పరిధిలోని మోతీనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా, విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు రవిశంకర్, గంగవరపు రామకృష్ణ ప్రసాద్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, వారి బృందం , రంగారావు, సత్యం శ్రీరంగం, సాయి తులసి, రావిపాటి వెంకటేశ్వర్లు, యలమంచిలి వెంకట కృష్ణారావు, మండడి కోటేశ్వర రావు, బండ్ల రవీంద్ర బాబు, కొల్లి అనిల్ కుమార్, ఇరుకులపాటి నరసింహారావు, వేంకటేశ్వర రావు, కామినేని శ్రీనివాసు, వంశీ కృష్ణ, సతీష్, నాగసాయి, వినోద్, శ్రీహరి తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రచార బృందం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం వ్యూహాత్మక చర్యలు, పారదర్శక పాలనను వివరించారు. ప్రచారంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలనివివరించారు. మహిళల కోసం ఉచిత బస్ ప్రయాణ సదుపాయం



ప్రభుత్వ ఆరోగ్య సేవల విస్తరణ యువతకు ఉపాధి అవకాశాల కల్పన గృహ సదుపాయాల మంజూరు ద్వారా ఆర్థిక భద్రతనాయకులు ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు పిలుపునిచ్చి, అభివృద్ధి, సమానత్వం, పారదర్శక పాలనకు సంకేతంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరల బలపరచాలని కోరారు. రాబోయే ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఘన విజయం దిశగా నడిపించండి” అని వినూత్న ప్రచారం చేసారు.

# నవీన్ యాదవ్ గెలుపే బీసీల రాజకీయ భవిష్యత్తుకు మలుపు

### దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి..



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రధాన పార్టీల నుండి బరిలో నిలిచిన బీసీ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే బీసీల భవిష్యత్ రాజకీయ ఎదుగుదలకు మలుపు అవుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.. ఇందుకోసం అన్ని బీసీ కులాల నాయకులు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు కోసం స్వచ్ఛందంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..బుధవారం బాగ్ లింగం పల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో నవీన్ యాదవ్ కు మద్దతు కూడ గట్టడానికి నిర్వహించిన ఆంతరంగిక సమావేశంలో పలు జిల్లాల బీసీ నాయకులు పాల్గొన్నారు.. అన్ని జిల్లాల నుండి 500 మంది బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ప్రచార నిమిత్తం గురువారం నుండి జూబ్లీ హిల్స్ లోని 7 డివిజన్లకు చేరుకోని ప్రచారం నిర్వహించనున్నారని దాసు సురేశ్ తెలిపారు.. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ అగ్రవర్ణాల అహంకారానికి బలహీనవర్గాల ఆత్మగౌరవానికి మధ్య జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరుగుతున్నదని వెల్లడించారు.. లక్ష ఓటర్లు ఉన్న ముస్లిం, మెజారిటీ ఓటు బ్యాంకు గా ఉన్న యాదవులు మున్నూరు కాపులు



గౌడులు పద్మశాలీలు ముదిరాజులు ఎస్సీలు రజకులు, పెద్ద ఎత్తున తమ ఓటును నవీన్ యాదవ్ కు వేసి బీసీ బిడ్డను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు..రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేళ ఉద్యమాన్ని , బీసీల ఆకాంక్షను గౌరవించి జూబ్లీ హిల్స్ లో బీసీ అభ్యర్థికి కేటాయించిన సీటును గెలిపించుకుంటేనే బీసీల నినాదం, బీసీ ఉద్యమం బలపడుతుందని పేర్కొన్నారు .. అసెంబ్లీలో నవీన్ యాదవ్ రూపంలో బీసీల సంఖ్య, ప్రాతినిధ్యం పెరిగితేనే బీసీ హక్కులు, రిజర్వేషన్లు సాధింపబడతాయన్నారు. బీసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా నవీన్ యాదవును గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం నేడు రాష్ట్రంలోని ప్రతీ బీసీపై ఉందని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ రవి యాదవ్ మరియు వివిధ జిల్లాల బీసీ ప్రముఖులు పాల్గొన్నారు..

## చట్నీ మీద పడిందని వ్యక్తిని కిరాతంగా హతమార్చిన యువకులు రెండు గంటలపాటు కారులో తిప్పుతూ..

### సిగరెట్లతో కాల్చుతూ చివరికి కత్తితో కిరాతకంగా హత్య చేసిన నలుగురు యువకులు(ఒక మైనర్)

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 5: నాచారం ప్రాంతంలో అర్ధరాత్రి 2 గంటలకు సరదాగా కారులో తిరుగుతున్న మహమ్మద్ జునైద్(18), షేక్ సైఫుద్దీన్(18), మణికంఠ(21), మరో బాలుడు(16)ను, ఎల్బీ నగర్ వద్ద లిఫ్ట్ అడిగిన ఉప్పల్ ప్రాంతానికి చెందిన మురళి కృష్ణ(45) అనే వ్యక్తి దారి మధ్యలో ఎన్జీఆర్ఐ ప్రాంతంలో యువకులతో కలిసి టిఫిన్ చేస్తుండగా, ఒక యువకుడిపై అనుకోకుండా చట్నీ పడింది దీంతో మురళి కృష్ణను కారులో బలవంతంగా ఎక్కించుకుని, నా మీదే చట్నీ పోస్తావా అంటూ, పిడి గుద్దులు గుద్దుతూ నరకం చూపించిన యువకులు రెండు గంటలు కారులో తిప్పుతూ, సిగరెట్లతో కాల్చుతూ, చివరికి కత్తితో మురళి కృష్ణను పొడిచిన కిరాతకులు నిందితుల నుండి తప్పించుకునేందుకు, కారు దూకి పారిపోతుండగా, వెంబడించి మరీ హతమార్చిన పోకిరీలు మురళి కృష్ణ చనిపోయాడని నిర్ధారించుకుని, మార్గ మధ్యలో కత్తి పడేసి, మల్లాపూర్ కేఎల్ రెడ్డి నగర్ ప్రాంతంలో కారు పార్క్ చేసి పారిపోయిన యువకులు పలు బృందాలుగా ఏర్పడి, నిందితుల సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించిన పోలీసులు. ?



# గ్రామపంచాయతీ కార్మికులకు కనిస వేతనాలు అమలు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ నవంబర్ 5:-( వార్త మిర్రర్)

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో మౌలిక సదుపాయాల కల్పనలలో గ్రామపంచాయతీ కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారికి కనీస సౌకర్యాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. శ్రమకు తగ్గ వేతనాలు అందించాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరా సేందుకు పాలకులు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి రోజంతా కార్మికులతో పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. 8 గంటల పని విధానాలు అమలు చేయాలనన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఐక్యంగా ఉండి ఉద్యమాలతో సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా సైదులు, మంద అనుకు, బుచ్చయ్య, శ్రీనివాస్రెడ్డి దుర్గయ్య, నిమ్మలకోటి సైదులు, రవి, కోటయ్య, శ్రీను, మంద ఏసు, సైదులు, శివ, వీరయ్య, వెంకయ్య, శోభన్ పాల్గొన్నారు

# నకిలీ హార్పిక్ (బాత్ రూములను శుభ్రపరిచే) డబ్బాలను విక్రయిస్తున్న ఇద్దరు షాపు యజమానులు అరెస్ట్



వనస్థలిపురం,5 నవంబర్: నకిలీ హార్పిక్ బాత్రూములను శుభ్రపరిచే డబ్బాలను కొనుగోలుదారులకు అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు అట్టి షాపులపై మూకుమ్మడిగా సోదాలు చేపట్టారు. హార్పిక్ కంపెనీ యజమానుల ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు, ఎస్ ఓ టి పోలీసులు సంయుక్తంగా చేపట్టిన సోదాలలో 500 గ్రాముల నకిలీ హార్పిక్ డబ్బాలు (39) 200 గ్రాముల (19) డబ్బాలను పోలీసు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వనస్థలిపురం కాంప్లెక్స్ జైహింద్ బాబు రోడ్డులోని వినాయక కిరాణా జనరల్ స్టోర్, చాముండా కిరాణా జనరల్ స్టోర్ ల నిర్వాహకులు ప్రభురాం (31) హార్పిక్ సింగ్ (19) గత కొంత కాలంగా నకిలీ వస్తువులను అమ్ముతూ వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు . ఇట్టి షాపు యజమానులు హార్పిక్ కంపెనీకి సంబంధించిన బాత్రూములు శుభ్రపరిచే నకిలీ డబ్బాలను తయారు చేసి కస్టమర్లకు విక్రయిస్తూ పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని ఒరిజినల్ హార్పిక్ కంపెనీ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు బుధవారం అట్టి షాపులపై సోదాలు నిర్వహించిన పోలీసులు 500 గ్రాముల (39) నకిలీ హార్పిక్ డబ్బాలను, 200 గ్రాముల (19) హార్పిక్ డబ్బాలు ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీన పరచుకున్నారు. షాపు యజమానులైన పబురాం, ఆర్ పి సింగ్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.వనస్థలిపురం పరిధిలోని కిరణా షాపులలో భారీ ఎత్తున నకిలీ వస్తువుల విక్రయాల తనిఖీలు నిర్వహించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న కొనుగోలుదారులు వనస్థలిపురం పరిధిలోని జైహింద్ బాబు రోడ్డుతో పాటు ఆటోనగర్, రైతు బజార్, కమలానగర్ ప్రధాన రహదారిలోని పలు కిరాణా షాపులలో నకిలీ వస్తువులను విక్రయిస్తూ కస్టమర్లను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని కొనుగోలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖ ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు ఇట్టి విక్రయాలపై ప్రత్యేక చొరవ చూపించి పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించి కొనుగోలు దారులకు న్యాయం చేయాలని, నకిలీ షాపు యజమానులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపిన రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ నివాసులు

### పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా..




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ , పార్క్ స్థల పరిరక్షణ కోసం నిర్వహించిన అవగాహన సమావేశం, శాంతియుత ర్యాలీ విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ నివాసులు, మహిళలు, పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్క్ స్థల సమీపంలో సమావేశం జరిగింది. అనంతరం కాలనీ సామూహిక స్థలాలను ఆక్రమణల నుండి కాపాడాలని పిలుపునిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించిఈ సభలో అయ్యంగారి సురేందర్ రెడ్డి (అధ్యక్షులు), శ్రీమతి వినీత సింగ్ (కార్యదర్శి), శ్రీమతి ఎన్. రేణుక సౌజన్య (ఉపాధ్యక్షురాలు), జూపల్లి శ్రీనివాసరావు, బి. బాల్ రెడ్డి (సలహాదారులు), శ్రీమతి ఎం. సుచేత (నిర్వాహక సభ్యురాలు) మరియు ఇతర కాలనీ సభ్యులు పాల్గొని మాట్లాడారు.వారు కమ్యూనిటీ స్థలంపై జరుగుతున్న ముప్పులపై ఆందోళన వ్యక్తం చేస్తూ హైడ్రా, జిహెచ్ఎంసి, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాలనీ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు తమ హక్కైన కమ్యూనిటీ హాల్, పార్క్ స్థలం చట్టపరంగా రక్షించబడి ప్రజా ప్రయోజనాల కోసం అభివృద్ధి చేయబడే వరకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. కాలనీ యొక్క పార్కు స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడినందుకు, ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసినందుకు ఆ కాలనీవాసులు హైడ్రా అధికారులకురాఘవేంద్ర కాలనీ నివాసితులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు హైడ్రా పట్ల తమ కృతజ్ఞతను పదే పదే వ్యక్తం చేశారు.. వారందరూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హైడ్రా చర్యల కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ ఉద్యమాన్ని వైజాగ్ నుండి ప్రారంభించిన టైగర్ ఐకెఎఫ్ స్కాట్ ఆన్ వీల్స్..

హైదరాబాద్, వార్త మిర్రర్విశాఖపట్నం తీరప్రాంత నగరం నుండి టైగర్ క్యాపిటల్ ఆధారితంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మద్దతుతో, ఆంధ్రప్రదేశ్ అంతటా ఫుట్‌బాల్, ఆశ, సాధికారతను మోసుకెళ్ళే 45 రోజుల ఉద్యమం అయిన టైగర్ ఐకెఎఫ్ స్కౌట్ ఆన్ వీల్స్‌ను ప్రారంభించడంతో భారత ఫుట్‌బాల్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది, ఇక్కడ 160 మందికి పైగా యువ ఆటగాళ్ళు ఫుట్‌బాల్ ట్రయల్స్‌లో పాల్గొన్నారు. ఐకెఎఫ్ 360 అవగాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ఫుట్‌బాల్ మార్గాలు, బాలికలకు ఆరోగ్యం, వారి శ్రేయస్సుపై చర్చలు, టైగర్ క్యాపిటల్ నేతృత్వంలోని తల్లిదండ్రుల కోసం ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు ఉన్నాయి. విశ్వవిద్యాలయంలోని వాతావరణం ఉత్సాహం, ఉత్సుకత, ఫుట్‌బాల్ కేవలం క్రీడ కంటే ఎక్కువ కావచ్చు అనే పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది అవకాశానికి మార్గం కావచ్చు.వైజాగ్ నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించిన స్కౌట్ ఆన్ వీల్స్ వ్యాన్, ప్రాప్యత , అవకాశాన్ని సూచిస్తుంది. తదుపరి నెలన్నర రోజుల్లో, ఏడు ప్రధాన నగరాలు,పది పట్టణాల గుండా ప్రయాణించి, ఫుట్‌బాల్ ట్రయల్స్, అవగాహన క్లినిక్‌లు, కమ్యూనిటీ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. విశాఖపట్నం నుండి తిరుపతి వరకు, ఈ ప్రయాణం వేలాది మంది ఆటగాళ్లు, తల్లిదండ్రులు, స్థానిక సమాజాలను తాకడం లక్ష్యంగా పెట్టుకుంది. వీరిలో చాలామంది మొదటిసారిగా నిర్మాణాత్మక ఫుట్‌బాల్ చొరవనుఅనుభవిసు న్నారు. ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయకంగా ఫుట్‌బాల్ అభివృద్ధిలో ఉన్నత స్థానంలో లేదు, కానీ ఐ కె ఎఫ్ సంఖ్యలు చేయలేని వాటిని చూసింది. ఇక్కడ అపారమైన ముడి ప్రతిభ ఉంది అని ఇండియా ఖేలో ఫుట్‌బాల్ వ్యవస్థాపకుడు ఫణి భూషణ్ అన్నారు. మేము ర్యాంకింగ్‌ల ద్వారా వెళ్ళము మేము హృదయపూర్వకంగా, పట్టుదలతో, ఎదగాలనే సంకల్పంతో వెళ్తాము. ఆంధ్రప్రదేశ్ భారత ఫుట్‌బాల్ పటంలో ఉండటానికి అర్హమైనది. సంఖ్యగా కాదు, ఉద్యమంగా ఈ ప్రచారం ఉద్దేశ్యంతో ఐక్యమైన ముగ్గురు భాగస్వాములను ఒకచోట చేర్చింది. ఆర్థిక అక్షరాస్యత కెరీర్ సంసిద్ధత వర్క్‌షాప్‌లకు నాయకత్వం వహించిన టైగర్ క్యాపిటల్‌బీ స్థానిక విస్తరణకు మద్దతు ఇచ్చిన రాష్ట్ర యువత సంస్కృతిని ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆశ మార్పు కథలను పంచుకోవడానికి 45 రోజుల ప్రయాణంలోని ప్రతి స్టాప్‌ను కవర్ చేసిన రాజ్ న్యూస్.ఈ కార్యక్రమంలో టైగర్ క్యాపిటల్ పాత్ర గురించి మాట్లాడుతూ, టైగర్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్, సి ఈ ఓ అయిన గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం ఆర్థిక స్వేచ్ఛతో కమ్యూనిటీలను శక్తివంతం చేయడమే అని అన్నారు.ఈ ప్రచారం ద్వారా, మా బ్రాంచ్ వాలంటీర్లు తల్లిదండ్రులు, ఆటగాళ్లతో నేరుగా పని చేసి ఆర్థిక అక్షరాస్యత, యువతకు అప్రెంటిస్‌షిప్‌లు, కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను అందిస్తారు" అని గుప్తా అన్నారు, ఇది కేవలం రుణాల గురించి మాత్రమే కాదు – ఇది కుటుంబాలకు కలలు కనే స్వేచ్ఛను ఇవ్వడం గురించి అని నొక్కి చెప్పారు.ప్రచారం యొక్క ప్రతి స్టాప్‌లో బాలురు మరియు బాలికలకు ఫుట్‌బాల్ ట్రయల్స్ , క్లినిక్‌లు, ఫుట్‌బాల్ మరియు జీవిత మార్గాలపై కెరీర్ 360 వర్క్‌షాప్‌లు, బాలికలకు సాధికారత సెషన్‌లు , తల్లిదండ్రుల నిశ్చితార్థ కార్యక్రమాలు ఉన్నాయి. అన్ని ఆటగాళ్ల డేటాను డిజిటల్‌గా ఐ కె ఎఫ్ యొక్క టెక్నాలజీ భాగస్వామి అయిన మై ఫస్ట్ కిక్ ద్వారా అనుసంధానించారు, ఇది పారదర్శక స్కౌటింగ్ దీర్ఘకాలిక ప్రతిభ ట్రాకింగ్‌ను నిర్ధారిస్తుంది.వైజాగ్ ప్రారంభం తర్వాత, టైగర్ ఐ కె ఎఫ్ స్కౌట్ ఆన్ వీల్స్ ప్రచారం నవంబర్ 2న రాజమండ్రికి చేరుకుంది, అక్కడ మహిళా పాల్గొనేవారి భారీ సంఖ్య ఈ ప్రాంతంలో మహిళల ఫుట్‌బాల్‌కు ఒక శక్తివంతమైన అడుగుగా నిలిచింది. 100 మందికి పైగా ఆటగాళ్ళు ట్రయల్స్‌కు హాజరయ్యారు. 360 అవగాహన ప్రచారంలో పాల్గొన్నారు, ఇందులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు.ఈ చొరవకు ఒక ప్రత్యేకమైన స్పర్శను జోడిస్తూ, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ అయిన ఏమోటోరాడ్, వైజాగ్ రాజమండ్రి ఈవెంట్‌ల నుండి అసాధారణ ప్రదర్శనకారులను వారి పర్యావరణ అనుకూల ఈ-సైకిళ్లతో బహుమతిగా ఇచ్చింది. ఏమోటోరాడ్ లో మేము తరువాతి తరాన్ని చురుకుగా ఆరోగ్యంగా ఉండటానికి శక్తివంతం చేయడం పట్ల మక్కువ కలిగి ఉన్నాము. ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌తో మా సహకారం ద్వారా, యువ అథ్లెట్లు తమ పరిమితులను అధిగమించడానికి వారి కలలను వెంబడించడా నికిప్రోత్సహిం చాలనుకుంటున్నాముఅత్యుత్తమ ప్రదర్శనకారులకు మా ఎలక్ట్రిక్ సైకిల్‌లను బహుమతిగా ఇవ్వడం ద్వారా, స్థిరత్వం మరియు వినోదాన్ని స్వీకరించేటప్పుడు, వారు మైదానానికి తీసుకువచ్చే అదే శక్తి మరియు ఉత్సాహంతో ప్రపంచాన్ని అన్వేషించడానికి వారిని ప్రేరేపించాలని మేము ఆశిస్తున్నాము అని కునాల్ గుప్తా, ఏమోటోరాడ్ సహ వ్యవస్థాపకుడు , సి ఈ ఓ అవగాహన ప్రచారంలో ప్రోస్ ఎడు వ్యవస్థాపకుడు సంజు ప్రత్యేక సెషన్‌ను కూడా ప్రదర్శించారు, అథ్లెట్లు వినూత్న ఆన్‌లైన్ లెర్నింగ్ సిస్టమ్‌ల ద్వారా విద్య క్రీడలను ఎలా సమతుల్యం చేసుకోవచ్చనే దాని గురించి మాట్లాడారు. ప్రోస్ ఎడ్యు కోర్సులు యువ అథ్లెట్ల కోసం ప్రత్యేకంగా ఎలా రూపొందించబడ్డాయో ఆయన హైలైట్ చేశారు, వారు తమ విద్యా మరియు క్రీడా లక్ష్యాలను రాజీ లేకుండా నిర్వహించుకోవడానికి వీలు కల్పిస్తుంది.ఫుట్‌బాల్ జీవితాలను మార్చగలదని చూపించడమే ఈ ఉద్యమం యొక్క విశాల దృక్పథం రైతు బిడ్డ ఎవరికైనా పెద్ద కలలు కనగలడని, తల్లిదండ్రులు క్రీడను నిజమైన కెరీర్ మార్గంగా చూడగలరని మరియు బాలికలు అబ్బాయిల మాదిరిగానే మైదానంలో ఉండగలరని చూపించడం. 45 రోజులలో, ఈ ప్రచారం ఏడు నగరాలను చేరుకోవడం, 5,000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులను నిమగ్నం చేయడం, 1,500 మంది ఆటగాళ్లను స్కౌట్ చేయడం, 500 మంది బాలికలను శక్తివంతం చేయడం మరియు మీడియా, డిజిటల్, గ్రౌండ్ యాక్టివేషన్ల ద్వారా 15 మిలియన్లకు పైగా ముద్రలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో అతిపెద్ద ఫిజిటల్ ఫుట్‌బాల్ స్కౌటింగ్ మరియు కెరీర్ ఎకోసిస్టమ్ అయిన ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (ఐ కె ఎఫ్) ఇప్పటివరకు 297 కి పైగా పట్టణాలను కవర్ చేసింది అని ఈ సందర్భంగా తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా

# సిహెచ్ యాదయ్య ఇంటింటి ప్రచారం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీరామ్ నగర్ కాలనీ పలు కాలనీల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యం ఇంటింటి ప్రచారం నిర్వహిచారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# శివ నామస్మరణతో మారుమోగిన చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం



శంకర్‌పల్లి: నవంబర్ 05: వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన కోరిన కోరికలు తీర్చే మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం గం. 2 నుంచి స్వామి వారికి భక్తులు అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శివ నామస్మరణతో ఆలయం మార్మోగింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ నిర్వాహకులు అభిషేకాలు రద్దుచేసి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఆవరణలో గల క్షేత్ర పాలకుడు కాల భైరవుడి ముందు గల కోర్కెలు తీర్చే రాయి వద్ద కూడా రాయిని ముట్టుకోవడానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శివలింగాన్ని సుమారు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్ గౌడ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సమరం రెడ్డి, ఎస్సైలు శ్రీశైలం, మంజుల, పద్మ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థుల స్కాలర్ షిప్పులు, ఫీజు రీయంబర్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

### సాగబోయిన పాపారావు, ఆదివాసి స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 5...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, ఆదివాసీ విద్యార్థుల ఉన్నత విద్య అందుకునే విధంగా ఐటీడీఏలు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఆదివాసి విద్యార్థికి తక్షణమే అందించాలని ఆదివాసి స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి సాగబోయిన పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య పడకేసింది. ఉన్నత విద్య ఊసే లేదు అన్న చందంగా తయారైన తరుణంలో 2021-2022 విద్యా సంవత్సరం నుండి నేటి వరకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆదివాసి విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు విడుదల చేయకపోవడంతో ఆదివాసి గూడెల నుండి హైదరాబాదుకు వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న డిగ్రీ, పీజీ ఆదివాసి విద్యార్థులు ఫీజులు చెల్లించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్ మెంట్ వస్తుందని ఆశతో చదువులు పూర్తిచేసుకుని ఎందరో నిరుపేద ఆదివాసి విద్యార్థులు సర్టిఫికెట్లు పొందుట కోసం చెప్పులు అరిగిపోయేటట్లు తిరిగినా ట్యూషన్ ఫీజులు, మెస్ బిల్లులు చెల్లిస్తేనే మాఫీ చేస్తామంటూ కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్నారు. మరొక వైపు ప్రైవేటు విద్యాసంస్థలు ట్యూషన్ ఫీజులు చెల్లించలేని ఎడల పరీక్షలకు అనుమతించకుండా విద్యార్థులను వేధిస్తూ ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు విడుదల చేయకపోవడంతో కాయ కష్టం చేసుకుని జీవనం కొనసాగిస్తున్న కన్న తల్లిదండ్రులపై పెను భారం పడుతుంది. ఫలితంగా ఆదివాసి విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు ఫీజు రియంబర్స్ మెంట్ కట్టలేక కన్న తల్లిదండ్రులను కష్టపెట్టలేక ఉన్నత చదువులకు దూరమవుతూ ఊరిలో కూలీలుగా మారుతున్న మారుమూల ఆదివాసి విద్యార్థులు ఎందరో? ప్రైవేటు కళాశాలలో ఫీజులు చెల్లించే స్తోమత లేక ప్రభుత్వ కళాశాలలో చదువులను కొనసాగిద్దామన్న సకాలంలో ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువులకు ఆదివాసి విద్యార్థులు దూరమవుతున్నారు. ఇప్పటికైనా ఐటీడీఏల అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆదివాసి విద్యార్థులకు అందించవలసిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు బకాయిని వెంటనే విడుదల చేసి ఆదివాసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఆదివాసీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు.

# సౌదీ రోడ్డు ప్రమాదం లో రాయికల్ వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ వాసి సుతారి ధర్మయ్య అలియాస్ తోట ధర్మయ్య ఉపాధి నిమిత్తం గత 10 సంవత్సరాల నుండి గల్ఫ్ దేశానికి వలస వెళ్తుండేవాడు. నిన్న రాత్రి సౌదీ అరేబియా లోని జెద్దాలో రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురికావడం జరిగింది. అట్టి ప్రమాదంలో దురదృష్టవశాత్తు అతను ప్రాణాలు కోల్పోవడం జరిగిందని వారి బంధువులు తెలిపారు. వారికీ ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.



# ఓయూలో రెండో రోజు బీసీ విద్యార్థి దీక్ష విజయవంతం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 5....బీసీలకు స్థానిక సంస్థలు,విద్యా,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు కొమ్మనబోయిన సైదులు యాదవ్ అధ్యక్షతన కొనసాగుతున్న విద్యార్థి దీక్షలు ఓయూలో రెండో రోజు విజయవంతంగా కొనసాగింది.ఈ దీక్షకూ ముఖ్య అతిథులుగా ఇంటలెక్చువల్ ఫోరం చైర్మేన్, ఐ ఏఎస్ చిరంజీవులు,బిసి జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాం యాదవ్,బిసి జేఏసీ కో చైర్మన్ గుజ్జ సత్యం,బాలగోని బాలరాజు గౌడ్, హాజరయ్యారయ్యారు.వారు మాట్లాడుతూ బిసిలకు న్యాయంగా దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు విద్యార్థులు ముందుండి కొట్లాడాలన్నారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల అమలుకు అడ్డురాని 50 శాతం సీలింగ్ బిసి రిజర్వేషన్ల అమలుకు ఎలా అడ్డువస్తాయన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ ద్వారా బిసిలకు జనాభా దామాషా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బిసి విద్యార్థి దీక్షకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారులు రామారావ్ గౌడ్,నిజ్జన రమేష్,సాంబశివ గౌడ్ ,రెడ్డి శ్రీను ముదిరాజ్,హంసా నామ సైదులు,ఒంటెద్దు నరెందర్,అవ్వారి భాస్కర్, కోట ఆనంద్,విద్యార్థి జేఏసీ గౌరవ అధ్యక్షులు డా.జంపాల రాజేష్, అధ్యక్షుడు చేరాల వంశి,వైస్ చైర్మన్ మామిడాల రవి,బారి అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి రమేష్ యాదవ్,జనరల్ సెక్రటరీ గణేష్ గౌడ్,సెక్రటరి సంతోష్,అశ్వణ్,శ్రీధర్,ప్రణయ్ వెంకట్,భూషన్ వంగూరి శివ, నగేష్, కుమార్, శ్రవణ్, నిఖిల్, శశి, కార్తీక్, మున్నా,, కోట నాగరాజు, సతీష్ విద్యార్థి నాయకులు సిద్ధు యాదవ్,శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి శివాలయాలలో శివనామస్మరణతో మారుమ్రోగాయి

### పోటెత్తిన భక్తులు వేలాదిమంది మహిళలు దీపారాధన ప్రత్యేక పూజలు



మిర్యాలగూడ నవంబర్ 5:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణం, పరిసర గ్రామాలలో బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా మెయిన్ బజార్ లోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి శివాలయంలో వేడుక లను వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు, ముఖ్యంగా శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. కార్తీకమాసం కార్తీక పౌర్ణమి సందర్భముగా సుమారు 100 మందికి పైగా పుణ్యదంపతులు ఆలయం లో కార్తీక పౌర్ణమి పూజలను నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపంను ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య పురోహితులతో వెలిగించారు. నేటి తెల్లవారు జామునుండే ఆలయాలన్నీ శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం, సాయంత్రం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. శివాలయాలకు భక్తులు బుధవారం వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి మహిళ భక్తులు భారీగా తరలివచ్చి చైతన్య నగర్ శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవాలయం వద్ద దీపాలు వెలిగించి చెరువులో వదిలారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఉదయం 4 గంటల నుండి వేలాది వాహనాలు తరలి రావడంతో ఒన్ టౌన్ సిఐ నాగభూషణరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రధాన పూజారి సర్వేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# నవీన్‌రెడ్డి గెలుపు ఖాయం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 05 : జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బూత్ కమిటి సభ్యులు నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి రెహమత్ నగర్ డివిజన్ ఎన్నికల ఇంచార్జీలు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సిరిగని సాయి ముదిరాజ్, నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, కృష్ణ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో

# ఘనంగా కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

### శివనామ స్మరణముతో మారు మోగిన ఆలయాలు



ఎల్బీనగర్ 5 నవంబర్ కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వేంకట సత్య నారాయణ స్వామి దేవస్థానం లో సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివలింగానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై అభిషేకాలు చేశారు. ఉదయం 5 గం. నుండి ప్రారంభమైన కార్తీక పౌర్ణమి వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. సత్యనారాయణ స్వామి వ్రతములు ఉదయం 6 గం. నుంచి రాత్రి 7.గం. వరకు బ్యాచ్ ల వారీగా వ్రతములు జరిగాయి. వ్రతము చేసుకున్న భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌర్ణమి కి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత పూజలో 1200 మంది భక్తులు వ్రతము చేసుకున్నారు. 5 వేల మంది వరకు భక్తులు భోజనాలు చేసారు. ఈ ప్రత్యేక ఏర్పాట్ల కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ దేవరం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిచకిలం రమణయ్య, ఆలయ కమిటీ కోశాధికారి వక్కలంక శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శిభాషపాక సంతోష్ కుమార్, శ్రీనివాస్, కే ఎన్ రావు, సలహాదారులువూర నరసింహ గుప్తా,మాజీ ఛైర్మెన్ కుమార స్వామి, నాగేందర్, బచ్చు సత్య నారాయణ, వసంత్ మనోహర్, మార్గం రమేష్, రాములు, సత్యనారాయణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.





## దేవాలయ మహాకుంభాభిషేకం

# నూతన శిలా నవగ్రహ ప్రతిష్ట

వార్త మిర్రర్ కుత్బుల్లాపూర్ నవంబర్ 5 : మాణిక్య నగర్ ,చింతల్ కార్తిక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈరోజు ఎంతో ఘనంగా ప్రత్యేక పూజలు మరియు అధర్వణ వేదం హెూమాలు వేద పండితుల చేత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మరియు ఆలయ ధర్మకర్త కె యం పాండు, కె యం ప్రతాప్, కె యం గౌరీష్ , బి మహేష్ ప్రెసిడెంట్, యం నరేందర్ రెడ్డి యూత్ లీడర్ , కాలనీవాసులు భక్తులు అదికంగా పాల్గొన్నారు. 07/11/2025 శుక్రవారం శిలా నవగ్రహ ప్రతిష్ట చేయనున్నారు.

# సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే నీట మునిగిన మహేశ్వరం మోడల్ స్కూల్

### చెరువులు, కుంటలు, మాయం అవుతున్న

### పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు

### శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 05 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నిన్న కురిసినటువంటి భారీ వర్షాలకు రామచంద్ర గూడెం లోని చెరువుకు గండిపడడంతో గ్రామంలోకి నీరు భారీగా పోటెత్తడం ఇళ్లలోకి నీరు చేరి భయాందోళనకు గురయ్యారు అలాగే కస్తూర్బా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ మరియు అగ్నిమాపక కేంద్రం లోకి వరద ముంచెత్తింది..విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బుధవారం అట్టి స్థలాలకు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేవలం సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు.. .మహేశ్వరంలో అనేక చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్న తాను పట్టించుకోవడంలేదని తన హయాంలోనే మోడల్ స్కూల్ గాని, కస్తూర్బా పాఠశాల గాని, అగ్నిపాపక కేంద్రం గాని నిర్మించారని...కనీసం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించకుండా ఇట్టి స్థలాలలో ఈ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తు చేశారు. ప్రైవేట్ కంపెనీలకు ఎత్తు స్థలాలు కేటాయించి నిరుపేదలు చదువుకునే పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలలో భూమిని కేటాయించడం, నిర్మాణం చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైడ్రా అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి అన్యాక్రాంతం అవుతున్న చెరువులను, కాలువలను గుర్తించి ఇక్కడి ప్రజలకు మునుముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా బిజెపి కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి, నరసింహ, మండల కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, జాపాల సుధాకర్, బీజేవైఎం నాయకులు దేవేందర్, సీనియర్ నాయకులు కాకి పరమేష్, పాండు నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 05 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నిన్న కురిసినటువంటి భారీ వర్షాలకు రామచంద్ర గూడెం లోని చెరువుకు గండిపడడంతో గ్రామంలోకి నీరు భారీగా పోటెత్తడం ఇళ్లలోకి నీరు చేరి భయాందోళనకు గురయ్యారు అలాగే కస్తూర్బా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ మరియు అగ్నిమాపక కేంద్రం లోకి వరద ముంచెత్తింది..విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బుధవారం అట్టి స్థలాలకు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేవలం సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. ..మహేశ్వరంలో అనేక చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్న తాను పట్టించుకోవడంలేదని తన హయాంలోనే మోడల్ స్కూల్ గాని, కస్తూర్బా పాఠశాల గాని, అగ్నిపాపక కేంద్రం గాని నిర్మించారని...కనీసం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించకుండా ఇట్టి స్థలాలలో ఈ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తు చేశారు. ప్రైవేట్ కంపెనీలకు ఎత్తు స్థలాలు కేటాయించి నిరుపేదలు చదువుకునే పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలలో భూమిని కేటాయించడం, నిర్మాణం చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైడ్రా అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి అన్యాక్రాంతం అవుతున్న చెరువులను, కాలువలను గుర్తించి ఇక్కడి ప్రజలకు మునుముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా బిజెపి కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి, నరసింహ, మండల కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, జాపాల సుధాకర్, బీజేవైఎం నాయకులు దేవేందర్, సీనియర్ నాయకులు కాకి పరమేష్, పాండు నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టంపేటలో ఘనంగా

# తులిసి దామోదర కళ్యాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 5 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుష్టంపేట లోని శ్రీ శివ భక్త మార్కెండేయ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో కార్తీక పౌర్ణమి సందర్బంగా భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, దీపారాధన, పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అర్చకులు వెంకట నరేష్ గారిచే తులిసి దామోదర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షులు పోతు మురళి, ఉపాధ్యక్షులు ఆడెపు మహేందర్, కార్యదర్శి ఆడెపు హరికృష్ణ, సహాయ కార్యదర్శి ఎలిగేటి మనోజ్, కోశాధికారి సిరిపురం సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆడెపు నరేందర్, భోగ హరికృష్ణ, ఎలిగేటి శ్రీనివాస్, వంగ ముఖేష్, ముల్క వెంకటేష్, పద్మశాలి సంఘ బంధువులు, గ్రామ ప్రజలు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దసరా దీపావళి కురుమ సంఘం సమ్మేళన సమావేశానికి స్థలం పరిశీలన

### శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

### మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ - క్యామ మల్లేష్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలో కురుమ సంఘం సమ్మేళన సమావేశానికి స్థల పరిశీలనకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఏగ్గే మల్లేష్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ ప్రతి సంవత్సరం దసరా దీపావళి కురుమ సంఘం సమ్మేళన సమావేశం నిర్వహించాలని భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ స్వర్ణగిరి పుణ్యక్షేత్రం సమీపంలో సమ్మేళన స్థలాన్ని పరిశీలించారు, స్వర్ణ గిరి పుణ్యక్షేత్రం సమీపంలోనే ప్రత్యేకగా నిర్వహించే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కురుమ సంఘం నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కురుమ సంఘం, కురుమ యువజన సంఘం, కురుమ యువ చైతన్య రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# ఎన్‌సీఎల్‌ఏటీలో వాట్సప్‌కి పాక్షిక ఊరట

న్యూఢిల్లీ: నేషనల్ కంపెనీ లా అపీలేట్ ట్రిబ్యునల్‌లో మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు పాక్షిక ఊరట లభించింది. అడ్వర్టైజింగ్ అవసరాల కోసం మాతృ సంస్థ మెటా ప్లాట్‌ఫాంనకు అయిదేళ్ల పాటు డేటా పంచు కోరాదంటూ సీసీఐ ఇచ్చిన ఆదేశాలను ఎన్‌సీఎల్‌ఏటీ పక్కన పెట్టింది. అయితే, కంపెనీపై విధించిన రూ. 213 కోట్ల పెనాల్టీని సమర్థించింది. వైదొలిగేందుకు సరైన ఆప్షన్ ఇవ్వకుండా వాట్సాప్‌ను వాడాలంటే విస్తృతమైన డేటాను చేసుకోవాల్సి ఉంటుందంటూ యూజర్లపై ఒత్తిడి తేవడం సరి కాదని ఎన్‌సీఎల్‌ఏటీ వివరించింది. ఎన్‌సీఎల్‌ఏటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వాట్సప్ మాతృ సంస్థ మెటా తెలిపింది. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీ అప్‌డేట్ వల్ల ప్రజల వ్యక్తిగత మెసేజీల గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొంది.